# మనుషులు – మనస్తత్వాలు

'దంతుర్తి'

రాఘవరావు ఆఫీసునుంచి ఇల్లు చేరే సరికిపిల్లలు ఎదురుగా వచ్చి, "అత్తయ్యా వాళ్ళు వస్తున్నారుట. రేపు" అని గంతులు వేస్తూ చెప్పారు. శ్రీమతి కవరు అందించింది. ఉత్తరం చదివాడు. "సర్కారుకి వస్తున్నా రన్నమాట.... అంటే రాత్రి భోజనాల టైముకి వస్తారు...." అని ఇంకా అతడు ఏదో అనబోతూండగానే మాటలోనే అడ్డువచ్చి, సుశీల అంది "అందుకే కూరలు నెయ్యీ వగయిరా అన్నీ సాయంత్రమే తెప్పించేశాను" అని.

రాఘవరావు భోజనంచేస్తూంటే సుశీల నెమ్మదిగా అంది "రేపు పిండి వంట ఏమి చేయమంటారు?" అని ఆ మర్యాద తన కోసం కాదని అతనికి తెలుసు. "నీయిష్టం" అన్నాడు ముక్తసరిగా. సుశీలకు చర్రున కోపం వచ్చింది. "బొన్లెండి–అదే మీవైపు బంధువులైతే లడ్డూ అనో, మైసూర్‌పాక్ అనో నిక్కచ్చిగా చెప్పేవారు" అంది సుశీల. "నీ యిష్టం అన్నా తప్పేనా?" అన్నాడు కొద్దిగా నవ్వుతూ రాఘవరావు.

సుశీల విషయంలో డైరెక్టుగా ఒప్పుకోవలసిన యధార్థం ఒకటి ఉంది. ఆవిడకు బంధు ప్రీతి ఎక్కువ. ఆ మాట ఎప్పుడేనా రాఘవరావు అంటే ఇన్ డైరెక్టుగా అతన్ని ఎత్తి పొడుస్తూంటుంది సుశీల "మీకు అమాయకత్వం ఎక్కువ" అని.

"పట్టాభిపురంలో కుర్రవాడు ఏం చదువుకున్నాడట? ఏం చేస్తున్నాడు? నీకేమైనా తెలుసా?" భార్యని అడిగాడు రాఘవరావు.

"బి.కాం. ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడట. ఏదో బ్యాంకిలో పనిచేస్తున్నాడట....ఎల్లుండి ఉదయం వీళ్ళు వెళ్ళి కుర్రవాణ్ని చూసుకుంటారు" అంది సుశీల.

"అయితే మంచి సంబంధమే!"అన్నాడు రాఘవరావు.

"వాళ్ళు మూడేళ్ళబట్టి పెళ్ళి ప్రయత్నం చేస్తున్నారు. చాలా సంబంధాలు చూశారు. మన పద్మకి మనమూ చేస్తున్నాం ప్రయత్నం–రెండేళ్ళబట్టి. ఏం లాభం? ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది...." అంది సుశీల.

రాఘవరావు వాళ్ళ ఆఫీసులో మేనేజరు. ఆఫీసులో చచ్చేటంత పని. స్వయంగా తాను చేసేదీ, వ్రాసేదీ లేకపోయినా పదిమంది చేత సక్రమంగా పనిచేయించే బాధ్యత అతనిది. ఫోన్ కాల్స్‌తోనే అతనికి ఊపిరి సలపదు. లంచ్ టైములోనైనా విరామం ఉండదు. ఎడమచేతితో ఫోనులో మాట్లాడుతూ కుడిచేత్తో భోజనం చేస్తాడు. అటెండరు వడ్డిస్తాడు. రోజూ ఇదే వరస భార్య పదిరోజులు పుట్టింటికి పోయినా వాళ్ళ ఆఫీసరుకి దిగులులేదు కాని రాఘవరావుకి పూట శలవు యివ్వాలంటే ఒక రోజంతా ఆలోచిస్తాడాయన. పాపం — యిదీ రాఘవరావు పరిస్థితి. "కాకిపిల్లకి ఏంతెలుసు........" అన్నట్టు ఈ బాధంతా సుశీలకేం తెలుసు? కూతురుకు సంబంధం చూడ్డం అలక్ష్యం చేస్తున్నాడని అతణ్ణి ప్రతినిత్యమూ పొడుస్తూ ఉంటుంది. పైగా– "ఆఫీసుని అప్–టు–డేట్‌గా ఉంచామనే మీరు సంతోషిస్తూ కూర్చుంటే పిల్ల మెళ్ళో మూడుముళ్ళూ పడ్డం మాటేమిటి?" అని ప్రతి ఆదివారం ఉదయం అతను షేవ్ చేసుకొనే టైములో రికార్డు వినిపిస్తూంటుంది.

## 2

రాత్రి 9.30 గం॥కి బంధువులు ఇంట్లో అడుగుపెట్టారు వచ్చిన బంధువుల వివరం– సుశీల వదినగారు, ఆ వదినగారి అప్పగారు, ఆ అప్పగారి భర్తగారు. వారి కుమార రత్నం.

"సర్కారు కూత వినబడి చాలా సేపయింది – స్టేషనునించి రావడానికి యింత ఆలస్యమైందేమిటి?" అడిగింది సుశీల.

యధార్థంగా రైలుకూత రాఘవరావుకి వినబడలేదు.

"రిక్షావాళ్ళతో బేరమాడలేక చచ్చాం" అంది వదినగారి అప్పగారు.

"ప్రయాణం కన్వీనియంట్‌గా సాగిందా?" బాగుందదని అడిగాడు రాఘవరావు.

"ఆ – ఏమీ ఇబ్బంది పడలేదు" అన్నాడు ఆ జట్టులోని పురుష పుంగవుడు. అతడు అలాగే చెబుతాడని రాఘవరావుకి ముందే తెలుసు. లేకపోతే – "రైలులో ఒక్కళ్ళకే చోటుదొరికింది – తక్కిన వాళ్ళం బెజవాడవరకూ నుంచునే ఉన్నాం – మధ్యలో కుర్రాడు బిస్కట్లకోసం మారాం చేస్తే చావగొట్టాను. ఏలూరులో ప్రయాణీ

కుటు లోపలికి తోసేసిన మాటలు. పేస్టులు వలన నా ఎడమకాలివేళ్ళు కొద్దిగా డామేజ్ అయ్యాయ్" అని ఎలా చెబుతాడు?

రాత్రి భోజనాలవద్ద కబుర్లతోనే సరిపోయింది కేబేజీ, బంగాళాదుంప మిక్స్డ్ కూర, బీన్స్ వేపుడు, టమాటా పెరుగు పచ్చడి, కొబ్బరిచెట్నీ, ఘుమఘుమలాడే సాంబారు, జోడీగా అప్పడాలు, వడియాలు- వడ్డించి ప్రత్యేకంగాగాజుప్లేట్లలో రవ్వకేసరి పెట్టి, విస్తళ్ళ ప్రక్కని నాజూగ్గా సర్దింది సుశీల. పాతికేళ్ళక్రితం, పెళ్ళయిన కొత్త రోజుల్లో, అలక పదిలి, అత్తవారింటికి వెళ్ళినప్పటి మర్యాద జ్ఞాపకం వచ్చింది రాఘవరావుకి.

భోజనాలయ్యాక సోఫామీద కూర్చుని జేబులోనించి చార్మినార్ సిగరెట్టుపెట్టితీసి ఓ సిగరెట్టు వెలిగించాడు పురుష పుంగవుడు.

మరికొంతసేపు కబుర్లు అయ్యాక వాళ్లు యిహ పడుకునే టైముకి వాళ్ళకీ హార్లిక్స్ కలిపి యిచ్చింది సుశీల. రెండు గదుల్లో, రాత్రి తెల్లవార్లూ ఫాన్‌వేసుకుని పడుకున్నారు బంధువులు.

## 3

ఉదయం 5 గంటలకే లేచి బాయిలర్ వెలిగించి వేడినీళ్ళు పెట్టింది సుశీల. 6 గం॥లకే కాఫీలు రెడీచేసింది 7 గం॥లకి అందరూ స్నానాలు ముగించుకుని హాలులో కూర్చున్నారు. పొగలు గ్రక్కుతూన్న జీడిపప్పు ఉప్మా; అల్లంమిర్చి వేసిన పెసరట్లూ, బ్రూ కాఫీ హాలులోకి పరుగెత్తుకుంటూ వచ్చాయి. బంధువులు కమ్మగా ఆరగించారు ఏవో కబుర్లు చెబుతూ రాఘవరావు కూడా టిఫిన్‌తిని, కాఫీ పుచ్చుకున్నాడు. టిఫిన్ తింటూన్నప్పుడు టెలిఫోన్ కాల్సు, కాఫీ త్రాగుతూన్నప్పుడు ఆఫీసు ఫైల్సు జ్ఞాపకం వచ్చాయి అతనికి.

10-45 గం॥లకివర్షం పోయాక బయలుదేరి వెళ్ళి కుర్రవాణ్ణి చూసి వస్తామని రాఘవరావునికూడా రమ్మనీ అప్పగారి భర్త కోరాడు. 12 గంటల ప్రాంతంలో ఆఫీసునుంచి ఓసారి అటు వస్తానని చెప్పాడు రాఘవరావు

9-30 గం॥కే ఆఫీసుకు వెళ్ళిపోయాడు రాఘవరావు.

బంధువులు ఏమి నూరిపోశారో గాని 11 గం॥లకి కొద్దిగా ముందుగానే టాక్సీ తెప్పించింది సుశీల. బయలుదేరేముందు సేమ్యాపాయసం ఒక్కొక్క గ్లాసులో పోసి అందరికీ అందించింది. 11 గం॥లకి సుశీల, వదిన రు, అప్పగారు, ఆ పురుష పుంగవుడు, కుమారరత్నం, పద్మ, కారులో బయలుదేరారు. వాళ్లు వెళ్ళేసరికి పెళ్లికొడుకు ఎక్కడికో వెళ్ళాడని ఓ అరగంటలో వస్తాడని కుర్రవాడి తండ్రి చెప్పాడు. "ఇంటికి వెళ్లి, భోజనాలు చేసి వస్తే మంచిదేమో" అంది సుశీల.

"ఇంటికి వెళ్ళి అరగంటలో ఎలా తిరిగి రాగలం? శంకర్‌విలాస్‌లో భోజనం చేసి వచ్చేద్దాం" అన్నాడు అప్పగారి భర్త బాగుండదని "సరే" అంది సుశీల. ఎయిర్


*With Best the Compliments from :*

Phone : 338

**BOMMIDI GURULINGAM SONS**

CHEMISTS AND GENERAL MERCHANTS

DISTRIBUTORS :

THE WESTERN INDIA MATCH CO., LTD.,

Kasba Bazar, Khammam.

(Andhra Pradesh)



With the Best Compliments

FROM

Phone : 214

**NULI SREERAMA MURTY**

GENERAL MERCHANT

STOCKISTS :

HINDUSTAN LEVER LIMITED

PALAKOL

West Godavary Dt. (A. P.)

కండిషన్ హాలులో భోజనాలు అయ్యాయి. రు. 30/- తీసి యిచ్చింది సుశీల. బిల్లు మొత్తం ఎంతో వంగి వంగి చూచాడు అప్పగారి భర్త. అతని చార్మినార్ ధూమపానం అయాక తిరిగి టాక్సీ ఎక్కారు.

వాళ్లు తిరిగి వెళ్లేసరికి కుర్రవాడు వచ్చి ఉన్నాడు. నలుపూకాదు. ఎరుపూకాదు_చామన ఛాయ. పొడుగూకాదు. పొట్టీగాదు. మీడియం హైట్ "నాగేశ్వరరావు"లా ఉంటాడనుకున్న పద్మకి అతడు "రాజబాబు"లా ఉన్నాడనిపించింది.

ఆడపెళ్లివారికి కుర్రవాడు నచ్చాడు. ఆ వంగతి కుర్రవాడి తలిదండ్రులకు చెప్పారు. వాళ్ళు తమ పిల్లని ఇదివరలోనే ఎరుగుదురు కనక. ఇహ కట్నం, కానుకల విషయం తేల్చుకోడమే అనుకున్నారు. ఆ విషయమై ఆలోచించి పది, పదిహేను రోజుల్లో తెలియబరుస్తామని చెప్పాడు కుర్రవాడి తండ్రి. అక్కడనుంచి అలాగే ఆఫీసుకు వెళ్ళిపోయాడు రాఘవరావు.

మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో టాక్సీలో తిరిగి యింటికి వచ్చేశారందరూ

మరునాడు తిరుగు ప్రయాణం మాట ఎవరి నోటా వినబడలేదు. ఆవేళ వంటకాల విశేషాలు - కొబ్బరి-కారట్ మిక్సెడ్ కర్రీ, బంగాళాదుంప వేపుడు. కొబ్బరి పెరుగుపచ్చడి, టమాటో చట్నీ. బనానా చిప్స్, చెక్కరకేళీ, స్వీట్ కాంప్లిమెంటు మైసూర్‌పాక్.

"అప్పగారు" ఆ సాయంకాలం "సినీమాకి వెడదాం - కొత్త పిక్చరు కదా...." అని రెండుసార్లు అనడంవల్ల ఒప్పుకోక తప్పలేదు సుశీలకు. బంధువులు నలుగురూ తప్పదుకదా: వారితో సుశీల వెళ్ళకపోతే బావుండదుకదా; పద్మ కాలేజీ స్టూడెంటు ఆమెను ఎవరు ఆపగలరు? - మొత్తం ఆరుగురూ బయలుదేరారు. ఖర్చు వివరం: ఆటోలకు ఆరు, టిక్కెట్లకు పద్నాలుగు, కూల్ డ్రింక్సుకి పదీ, వెరసి ముప్పై రూపాయలు

ఆ మరునాడు ఉదయం 7 గంటలకి కాఫీ తాగుతూ "ఈ స్టుకో స్టకి వెడతామండీ - ఏదో వచ్చిన పని అయింది ఆ భగవంతుడి దయవల్ల...." అంది అప్పగారు.

"అదేమిటి! అసలు మీరు వచ్చినట్టే లేదు - ఈ పూట ఉండి రేపు వెడుదురుగాని లెండి - సరదాగా యీ రోజు ఉండాలి మీరు ..." అని మర్యాదకోసం అంది సుశీల.


బంధువులు ఆగిపోయారు

పురుష పుంగవుడు ఒక ప్రపోజలు పెట్టాడు. పది గంటలకల్లా అందరూ బయలుదేరి అమరావతి వెళ్ళి దైవ దర్శనం చేసుకుని, సాయంకాలానికి తిరిగి వచ్చేద్దామని. అప్పగారి మొహం యింతైంది. "అలా చేస్తే బాగానే ఉంటుంది" అన్నట్టు మొహం పెట్టింది వదినగారు.

సుశీలకు ఇది నచ్చలేదు. ఇప్పటికే భర్తతో చెప్పి కొంతా, చెప్పక కొంతా, మొత్తం చాలా ఖర్చుచేసింది. దీనికి మళ్ళీ చాలా ఖర్చు అవుతుందని ఆమెకి తెలుసు.

"వద్దులే వదినా- పన్నెండు గంటలకి వాడికి భోజనం పంపాలి తర్వాత కాలేజీ నించి పెద్దాడు వస్తాడువాడికి అన్నం పెట్టాలి. పిల్లల్ని బళ్ళోకి పంపాలి. నాకు తీరదు. పోనీ మీరు వెళ్ళి రండి" అని ఎంతో మర్యాదగా అంది

పురుష పుంగవుడికి మనస్సు చివుక్కుమన్నది. అవమానం ఫీలయ్యాడు. అప్పగారికి ఆశాభంగం కలిగింది. మనస్సులో కష్టం కలిగింది. ఆ తర్వాత యీ విషయంలో యిద్దరూ గుసగుసలాడుకున్నారు కూడా. సుశీల యిది గమనించలేదు.




## 4

మరునాడు ఉదయం 10 గంటలకే బట్టలు సర్దుకున్నారు బంధువులు. అప్పగారి భర్తతో రాఘవరావు అన్నాడు "చూడండి- రాజమండ్రిలో మీపేటలో నేరిశెట్టి D E O. రాజారావుగారి అబ్బాయి వున్నాడట. సేల్సుటాక్సు ఆఫీసులో స్టెనోగా పని చేస్తున్నాడట. కలెక్టరు ఆఫీసులో విశ్వనాథంగారనీ నా స్నేహితు డొకాయన చెప్పాడు. అతడూ వాళ్ళ బంధువుల్లెండి. ఓసారి నేనూ సుశీలా వచ్చి చూద్దామని అనుకుంటున్నాము" అని.

"మంచిది- తప్పకుండా అలా చేయండి వాళ్ళు మాకూ కొద్దిగా తెలుసులెండి- ఈలోగా నేనూ వాళ్ళ చెవిని వేస్తాను" అన్నాడాయన.

రాఘవరావు ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

రెండు రిక్షాలలో బయలుదేరి బంధువులు స్టేషనుకి వెళ్ళారు రిక్షా చార్జీలు రిక్షావాళ్ళ చేతుల్లో ముందుగానే పెట్టేసింది సుశీల.

## 5

తాను రాజమండ్రి ఉత్తరం వ్రాసినట్టూ, రాజారావు గారి నుంచి జాబు వచ్చినట్టూ, 16 వ తేదీన ఉదయం 9 గంటలకు కుర్రవాణ్ణి చూసుకోవచ్చని వాళ్ళు వ్రాసినట్టూ విశ్వనాథంగారు చెప్పాడు రాఘవరావుకి.

15 వ తేదీ రాత్రి 8 గంటలకే రాజమండ్రి చేరి అప్పగారింటికి వెళ్ళారు

రాఘవరావూ. సుశీలా. అప్పటికేగుంటూరు సంబంధం నిశ్చయం చేసుకుని తాంబూలాలు పుచ్చుకున్నట్లు వాళ్ళకి తెలిసింది.

మరునాడు ఉదయం 9 గంటల లోపు గానే రాజారావు గారింటికి వెళ్ళారు. పిల్ల వాడు బాగున్నాడు. వారికే పిల్ల వాడు నచ్చి నట్లు. చెప్పి పిల్లని చూసుకోడానికి త్వరతో గుంటూరు రావలసిందని వారిని కోరారు. వారు 'సరే' అని, ఎప్పుడు వచ్చేదీ పది రోజుల్లో తెలియ బరుస్తామని చెప్పారు.

రాఘవరావు, సుశీల, రాజమండ్రి నించి ఆ మధ్యాహ్నమే తిరిగి వచ్చేశారు.

తిరిగి వచ్చిన యిరవై రోజులకి కూడా రాజారావు గారి నించి ఉత్తరం రాలేదు. మరో నాలుగు రోజులకి ఓ కార్డు వచ్చింది. అందులో సారాంశం ఇది "మీతో సంబంధం మాకు మనస్కరించడం లేదు– ఇలా వ్రాయ వలసి వచ్చినందుకు విచారిస్తున్నాము."

రాఘవరావుకి ఆశ్చర్యం వేసింది. సుశీల మ్రాన్పడిపోయింది.

ఈ విషయం విశ్వనాథంగారికి చెప్పాడు రాఘవరావు. వచ్చే వారం నేను అర్జంటు పని మీద కాకినాడ వెడుతున్నాను. వచ్చే టప్పుడు రాజమండ్రిలో దిగి వాళ్ళు అలా వ్రాయడానికి కారణం తెలుసుకుని వస్తాను" అని విశ్వనాథంగారు చెప్పారు.

6

విశ్వనాథంగారు కాకినాడ వెళ్ళి వచ్చి నట్లు తెలిసింది రాఘవరావుకి. వెంటనే ఆయన్ని కలిశాడు.

"రాజారావుగారితో మాట్లాడేను– వారికి మీ పైన మంచి అభిప్రాయం వున్నట్లు కనబడలేదు" అన్నాడు విశ్వనాథంగారు.

'షాక్' తిన్నట్టయింది రాఘవరావుకి. "ఎవరైనా మాపై చెడు చెప్పారేమో వాళ్ళకి" అన్నాడు.

"ఎవరో ఏమిటి ? పోయిన నెల మీ యింటికి బంధువులు వచ్చారన్నారే ఆయనే చెప్పాడట పిల్లవాడి తండ్రితో" అన్నారు విశ్వనాథంగారు.

"ఏమని?" అని ఆతృతగా ప్రశ్నించాడు రాఘవరావు.

"మర్యాద తెలియని మనుష్యులు" అని నొక్కి చెప్పాడట. "అంత మర్యాద తెలియని వాళ్ళ అల్లుడుగా మా వాడు ఏం సుఖ పడతాడు లెండి అన్నారు రాజారావు గారు నాతో" అన్నారు విశ్వనాథంగారు.

ఈ విషయం రాఘవరావు సుశీలతో చెప్పి "మనుష్యుల మనస్తత్వాలు మనకు అర్థం అవడానికి ఇంకా కొంత కాలం అవసరం" అన్నాడు.



*With the best Compliments*

**FROM**

Phone No. : 301
Resi : 593

# Messrs. MOTUPALLI SREE RAMULU

**Post Box No. 8**

**GUDIVADA (Krishna Dt.) A. P**

***Distributors, Main Dealers & Whole-sale Dealers for :***

| | |
|---|---|
| **The Vazir Sultan Tobacco Co, Ltd.,** | **WIMCO LIMITED** |
| **I. T. C, LTD.,** | **M/s. SYED NIZAMUDDEN,** |
| **ASIA TOBACCO CO., LTD.,** | *Manufacturers :* TAJMAHAL BEEDIES. |